# ఆదిలాబాద్-మంచిర్యాల



# సూర్య

www.suryaaa.com

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్



ఆదివారం 16
జూన్ 2024 , పేజీలు 06


## జిల్లా అభివృద్ధి దిశగా
# అధికారులు సమన్వయంతో కృషి చేయాలి

**- జిల్లా పరిషత్ చైర్పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి**



**మంచిర్యాల ప్రతినిధి,జూన్ 15, సూర్య మేజర్ న్యూస్ :**
జిల్లా అభివృద్ధి దిశగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా పరిషత్ చైర్పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రజాపరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాహుల్, జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్పర్సన్ మాట్లాడుతూ జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. రైతు సంక్షేమంలో భాగంగా రైతులకు విత్తనాలు, ఎరువులు ప్రభుత్వం రాయితీతో పాటు ఎం.ఆర్.పి. ధరలకు విక్రయించడం జరుగుతుందని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేసిన వరిధాన్యాన్ని రైస్ మిల్లులకు త్వరితగతిన తరలించడం జరుగుతుందని, నిర్దేశిత లక్ష్యసాధనలో అలసత్వం, నిర్లక్ష్యం వహించే రైస్ మిల్లర్లపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

తరువాయి.... 2లో

## విద్యార్థులకు నాణ్యమైన
# విద్యను అందించాలి జిల్లా

**- కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే**



**ఆసిఫాబాద్ ప్రతినిధి 16 జూన్ సూర్య మేజర్ న్యూస్**
ఆసిఫాబాద్ మండలంలోని తూంపెల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే, అదనపు కలెక్టర్ దీపక్ తివారీతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల మౌలిక వసతులను పరిశీలించారు. విద్యార్థులకు అందుతున్న సమరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజన వసతులపై విషయాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని విద్యార్థుల సంఖ్యను పెంచాలన్నారు. బడి మానేసిన విద్యార్థులను గుర్తించి పాఠశాలలో చేర్పించాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని తెలిపారు. వర్షాలు కురిసినపుడు పాఠశాల భవనం పైకప్పు కురుస్తుందని, విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని ఉపాధ్యాయులు తెలపడంతో కలెక్టర్ వెంటనే స్పందించి డాంబర్ షీట్ ఏర్పాటు చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, పంచాయతీ రాజ్ కార్యనిర్వాహక ఇంజనీర్ భాస్కర్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంక్ లింకేజీలో
# రాష్ట్ర స్థాయిలో 2వ స్థానంలో మంచిర్యాల

**- జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్**


మంచిర్యాల,జూన్15, సూర్య మేజర్ న్యూస్ :
బ్యాంక్ లింకేజీలో గత 3 సంవత్సరాలుగా మంచిర్యాల జిల్లా రాష్ట్ర స్థాయిలో అవార్డు తీసుకోవడం జరుగుతుందని, 2023-24 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర స్థాయిలో 2వ స్థానంలో నిలిచిందని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్ ఒక ప్రకటనలో తెలిపారు. 2021-22, 2022-23, 2023-24 సంవత్సరాలలో జిల్లాకు అవార్డు రావడం జరిగిందని, 2023-24 సంవత్సరానికి గాను 5 వేల 977 సంఘాలకు 358.58 కోట్ల రూపాయలు బ్యాంక్ లింకేజీ లక్ష్యంగా నిర్దేశించగా 6 వేల 606 సంఘాలకు 420.18 కోట్ల రూపాయలు 59 వేల 454 మంది సభ్యులకు బ్యాంక్ లింకేజీ రుణాలు ఇప్పించడం జరిగిందని తెలిపారు. శనివారం హైదరాబాద్లోని ఎం.సి.హెచ్.ఆర్.డి. ఇన్స్టిట్యూట్లో జరిగిన బ్యాంక్ లింకేజీ 2024-25 ఆర్థిక సంవత్సరం వార్షిక ప్రణాళిక కార్యక్రమంలో జిల్లాలో సాధించిన ప్రగతికి గాను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), పంచాయతీరాజ్ ప్రధాన కార్యదర్శి చేతుల మీదుగా అవార్డు తీసుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి బి.వెంకటేశ్వర్లు, డి.పి.ఎం. (ఎఫ్.ఐ.) జి.స్వర్ణలత, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు డి. రాజేశ్వరి, కార్యదర్శి ఎ. అనిత పాల్గొన్నారని తెలిపారు.




## పాఠశాలల్లో మిగిలి వున్న మౌలిక వసతుల
# పనులను వెంటనే పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే జూన్,**

**ఆసిఫాబాద్ ప్రతినిధి 15 జూన్ సూర్య మేజర్ న్యూస్**
ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను సత్వరమే పూర్తి చేయాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో అమ్మ ఆదర్శపాఠశాలల కమిటీల క్రింద మిగిలిపోయిన పనులను సత్వరమే పూర్తిచేయాలని ఇంజనీరింగ్ అధికారులు విద్యాశాఖ అధికారులతో నిర్వహించిన సమావేశానికి అదనపు కలెక్టర్ దీపక్ తివారీతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభమయి నాలుగురోజులు పూర్తయ్యాయని, పాఠశాలల అభివృద్ధి కింద చేపట్టిన పనులు వేగంగా పూర్తిచేయాలని అన్నారు. త్రాగునీరు, టాయిలెట్లు, విద్యుత్, గదుల మరమ్మతుల పనులు సత్వరమే పూర్తిచేయాలని తెలిపారు. వర్షాకాలంలో పాఠశాల భవనాల పైకప్పు నీరు కురిస్తే గుర్తింపు పొందిన కంపెనీల నాణ్యమైన డాంబర్ షీట్లను అతికించాలని తెలిపారు. ఈ పైకప్పు మరమ్మతుల పనులు వారం రోజుల్లోగా పూర్తవ్వాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఇప్పటి వరకు అమ్మ ఆదర్శ పాఠశాలల క్రింద చేపట్టిన పనుల ఎం.బి. రికార్డులు పూర్తిచేయాలన్నారు. విద్యుత్ సరఫరాలేని పాఠశాలల వివరాలను సమర్పించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టవలసిన పనులను వెంటనే పూర్తిచేయాలన్నారు. సమరూప దస్తులు, పాఠ్యపుస్తకాలు విద్యార్థులకు అందించని చోట త్వరగా అందించాలని చెప్పారు.తరువాయి...5లో



## తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిని
# కలిసిన బెల్లంపల్లి నాతరి స్వామి

**బెల్లంపల్లి, జూన్ 15, సూర్య మేజర్ న్యూస్:**
పుట్టినరోజు జరుపుకుంటున్న తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కు టిపిసిసి రాష్ట్ర ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి మర్యాదపూర్వకముగా కలిసి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ, తెలంగాణ రాష్ట్రానికి రెండవ ఉప ముఖ్యమంత్రి గా మీరు మంచి పేరు తెచ్చుకోవాలని, పేద, బడుగు, బలహీన, వర్గాల ప్రజలకు మీరు ఆదర్శంగా ఉండి, మీ పేరు చిరకాలం తెలంగాణ పేద ప్రజల గుండెల్లో ఒక ప్రత్యేక స్థానం ఉండేలా తెలంగాణ అభివృద్ధిలో పాలు పంచుకోవాలని నాతర స్వామి అన్నారు.

సూర్య



జిల్లా అభివృద్ధి దిశగా

## అధికారులు సమన్వయంతో కృషి చేయాలి

**- జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి**

మొదటి పేజీ తరువాయి...

జిల్లాలో రహదారులు, వంతెనల నిర్మాణంలో అటవీ శాఖ సంబంధిత అనుమతులు త్వరగా పొందడంతో పాటు వన్యప్రాణుల వలన గాయపడిన క్షతగాత్రులకు త్వరితగతిన పరిహారం అందేలా



చర్యలు తీసుకుంటామని తెలిపారు. గర్భిణులు ప్రభుత్వ ఆసుపత్రులలోనే ప్రసవం చేసుకునేలా అవగాహన కల్పించడంతో పాటు సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, 0–5 సం.ల లోపు పిల్లలకు 12 రకాల వ్యాధులకు సంబంధించిన టీకాలు ఇవ్వడంతో పాటు పల్స్‌పోలియో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని, ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. పశు సంవర్ధక శాఖ పరిధిలోని పశు వైద్యశాలల్లో అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచడం జరుగుతుందని,పాడి రైతులు వైద్య సేవలు సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని, గొర్రెల పంపిణీ పథకంలో డి.డి.లు కట్టిన వారికి ప్రభుత్వ పాలసీ ప్రకారం యూనిట్స్ కాని, నగదు కాని ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ద్వారా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సకల సౌకర్యాలతో నాణ్యమైన విద్యను అందించేందుకు పాఠశాలల భవనాల మరమ్మత్తులు, అదనపు నిర్మాణాలు ఇతరత్రా పనులను చేపట్టడం జరిగిందని, విద్యార్థులందరికీ ఏకరూప దుస్తులు పంపిణీ చేయడం జరుగుతుందని, బడిబాట కార్యక్రమం ద్వారా బడి బయట పిల్లలు,మధ్యలో బడి మానేసిన పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ అందించి పిల్లలు తిరిగి పాఠశాలకు వచ్చే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మిషన్ భగీరథ పథకంలో నల్లా కనెక్షన్ ద్వారా ప్రతి ఇంటికి త్రాగునీటిని అందించడం జరుగుతుందని, ఈ క్రమంలో పైప్లైన్ లీకేజీ సమస్యల పరిష్కారంలో దెబ్బతిన్న రహదారులకు వెంటనే మరమ్మత్తులు చేయాలని తెలిపారు. పురపాలక సంఘాలు, గ్రామపంచాయతీలలో చేపట్టే ప్రభుత్వ కార్యక్రమాలకు స్థానిక ప్రజాప్రతినిధులకు సమాచారం అందించడం జరుగుతుందని తెలిపారు. వివిధ అంశాలపై ప్రజాపరిషత్ సభ్యులు తెలిపిన వివరాలను పరిశీలించి పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల, బెల్లంపల్లి, ఖానాపూర్ నియోజకవర్గాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్సాగర్రావు, గడ్డం వినోద్, వెడ్మ బొజ్జు, జిల్లా అధికారులు, జెడ్.పి.టి.సి.లు, ఎం.పి.పి.లు, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఒకరిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు

**వాంకిడి, జూన్ 15,సూర్య మేజర్ న్యూస్,**

మైనర్ బాలికతో అసభ్యకరంగా వ్యవహరించడమే కాకుండా బాలిక తల్లిపై దాడికి పాల్పడిన ఒక యువకుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్లు ఎస్సై సాగర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం వాంకిడికి చెందిన ఓ మైనర్ బాలిక శుక్రవారం సాయంత్రం బయటికి వెళ్లి తిరిగి ఇంటికి వెళ్లే క్రమంలో వాంకిడికే చెందిన 22 ఏళ్ల పవార్ నితిన్ కుమార్ అనే యువకుడు మార్గ మధ్యలో మైనర్ బాలికతో అసభ్యకరంగా ప్రవర్తించారు. దీంతో ఇంటికి వెళ్లి విషయాన్ని తల్లికి చెప్పడంతో కుటుంబ సభ్యులు ఆ యువకుడి ఇంటికి వెళ్లి విషయాన్ని అతని తల్లిదండ్రుల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆవేశానికి గురైన ఆ యువకుడు మైనర్ బాలిక తల్లిపై వెనుక నుంచి గొడ్డలితో దాడి చేశాడు. తలపై తీవ్ర గాయాలవ్వడంతో కుటుంబ సభ్యులు ఆమెను మంచిర్యాల ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. శనివారం కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై సాగర్ తెలిపారు.

## హత్యకు గురైన ఉపాధ్యాయుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

**- ఆత్రం సుగుణక్క,డిసిసి అధ్యక్షుడు విశ్వప్రసాద్ రావు**

**జైనూర్ జూన్15 సూర్య మేజర్ న్యూస్**

నార్నూర్ మండలం నగల్ కొండ గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు జాదవ్ గజేందర్ ఇటీవల దారుణ హత్యకు గురయ్యాడు.విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్



నాయకురాలు ఆత్రం సుగుణక్క,డిసిసి అధ్యక్షుడు విశ్వప్రసాద్ రావుతో కలిసి వారి గ్రామానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి,తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం స్థానిక సిఐ కి ఫోన్ చేసి హత్య చేయటానికి గల కారణాలను తెలుసుకుని,హత్య చేసిన వారిపై చట్టప్రకారం కేసులు నమోదు చేసి,శిక్ష నుంచి తప్పించుకోకుండ ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు అయ్యేలా చూడాలని సూచించారు. ఏజెన్సీ ప్రాంతంలో ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా చూడాలని తెలిపారు. హత్యకు గురైన బాధితుడి ఆస్తులు మొత్తం కుటుంబ సభ్యులకు అందేలా చూస్తానని కుటుంబ సభ్యులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు విశ్వప్రసాద్ రావు,మండల అధ్యక్షుడు దేవ్ రావు లోకాండే,నార్నూరు మాజీ సర్పంచ్ గజానన్ నాయక్, కోఆప్షన్ మెంబర్ దస్తగిరి,మాజీ కోఆప్షన్ మెంబర్ సాకీర్ ఉల్లఖాన్,ఖరీంఖాన్, ఎస్.కె హుస్సేన్, బీసీ సెల్ అధ్యక్షుడు గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యలను

## తప్పకుండా పరిష్కరిస్తాం

**- ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**



**ఇంద్రవెల్లి, ,16 జూన్ సూర్య మేజర్ న్యూస్**

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను దశల వారీగా తప్పకుండా పరిష్కరిస్తామని ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శనివారం ఇంద్రవెల్లి మండలంలోని గోండుగూడ, మిలిందనగర్,గజానంద్ నగర్, బుద్ధనగర్,బజార్ గల్లి,ప్రబుద్ధనగర్, రాంనగర్, భీంనగర్,వడ్డెర గల్లి, పూలాజీ బాబా నగర్, కొబ్బాయిగూడ తదితర కాలనిలలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పర్యటించారు.ఈ మేరకు వాడల్లో నెలకొన్న సమస్యలను స్థానికులతో అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే దిశగా పొద్దు పొడుపు బొజ్జన్న అడుగు(మార్నింగ్ వాక్) కార్యక్రమాన్ని నియోజకవర్గంలోని ప్రతీ మండలంలో నిర్వహించడం జరుగుతోందని తెలిపారు.ఈ ప్రాంత అభివృద్దే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని తెలిపారు. రాబోయే రోజుల్లో పేదలను గుర్తించి అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముఖడే ఉత్తం, పట్టణ అధ్యక్షులు ఎండి జహీర్, సీనియర్ నాయకులు, మెస్రం నాగనాథ్, సోమారే నాగోరావ్ , జితేందర్ తదితరులు వున్నారు.



విత్తనాలు అధిక ధరలకు

## విక్రయిస్తే కఠిన చర్యలు

**- జిల్లాకలెక్టర్ వెంకటేశ్ ధోత్రే**

**ఆసిఫాబాద్ ప్రతినిధి ,16 జూన్ సూర్య మేజర్ న్యూస్**

అధిక ధరలకు విత్తనాలు విక్రయిస్తే డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేశ్



ధోత్రే అన్నారు. శనివారం ఆసిఫాబాద్ మండలం బూరుగూడ మెయిన్ రోడ్డుపై గల కళావతి విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల దుకాణాన్ని అదనపు కలెక్టర్ దీపక్ తివారీతో కలిసి కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. విత్తన, ఎరువుల గోదాం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కంపెనీ నిర్ణయించిన ధరలకే విత్తనాలను, ఎరువులను విక్రయించాలని డీలర్లను ఆదేశించారు. విత్తనాలను, ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే దుకాణాన్ని సీజ్ చేసి, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డీలరు లైసెన్సు వివరాలు, దుకాణం అనుమతి వివరాలు, స్టాకు నిలువ, ధరల పట్టికను షాపు ముందు బోర్డుపై ఉంచాలన్నారు. విత్తన డీలర్లు రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు కొనుగోలు చేసిన విత్తనాలకు సంబంధించిన తగిన రశీదును తీసుకోవాలన్నారు. నకిలీ విత్తనాల విక్రయాల వల్ల రైతులు నష్టపోయినట్లయితే డీలర్లు, సంబంధిత కంపెనీ యజమానులపై చట్టపరమైన చర్యలుంటాయని హెచ్చరించారు. రైతులు విత్తనాల ఖాళీ సంచులను పంటకాలం పూర్తయ్యే వరకు భద్రపరుచుకోవాలని, ఒకవేళ రైతు నష్టపోయినట్లయితే ఆయా కంపెనీల నుండి నష్టపరిహారం పొందేందుకు అవకాశం ఉందన్నారు. అక్కడే విత్తనాలు కొనుగోలు చేసిన రైతును తెలుసుకోగా డీలర్లు విత్తనాలను ఎక్కువ ధరకు విక్రయిస్తున్నారని తెలిపారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ రశీదులో ఉన్న రైతుల చరవాణుల నెంబర్లకు ఫోన్ చేసి ఎవరెవరికి ఎంత ఎక్కువ ధరలకు విక్రయించారో, వారి వివరాలను వెంటనే తెలుసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖ, వ్యవసాయ శాఖ, పోలీస్ టాస్క్‌ఫోర్స్ అధికారులు సమన్వయం చేసుకుని జిల్లాలో నకిలీ విత్తనాల రవాణా, విక్రయాలు అరికట్టాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి శ్రీనివాస్ రావు, వ్యవసాయ సహాయ సంచాలకులు మిలింద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క కు జన్మదిన శుభాకాంక్షలు

**- బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి**

**బెల్లంపల్లి, జూన్ 15, సూర్య మేజర్ న్యూస్:**

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి మర్యాద పూర్వకముగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. తదుపరి ఎమ్మెల్యే వినోద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆర్థిక,



ప్రణాళిక,అభివృద్ధి ప్రధాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, ప్రజల కోసం నిరంతరం పోరాడే యోధుడు, అవిశ్రాంత నాయకుడు, పీపుల్స్ మార్చ్ పాదయాత్రతో తెలంగాణ ప్రజల సమస్యల పై గళం ఎత్తి తెలంగాణ ప్రజా పాలనకు దోహదపడిన నేత తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క అని అన్నారు.

### డబుల్ బెడ్‌రూ ఇళ్లను

## తిరిగి స్వాధీనం చేసుకున్న అధికారులు

**కడెం,జూన్ 15, సూర్య మేజర్ న్యూస్ :**

నిర్మల్ జిల్లా కడెం మండల కేంద్రంలో గత రెండేళ్ల క్రితం



బిఆర్ఎస్ ప్రభుత్వం 200 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను నిర్మించింది అయితే ప్రభుత్వం నేటికీ పంపిణీ చేయకపోవడంతో గత మూడు రోజుల క్రితం కడెం, కన్నాపూర్ గ్రామాలకు చెందిన పలువురు స్థానికులు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల తాళాలు పగలగొట్టి ఇళ్లను



స్వాధీనం చేసుకున్నారు. అయితే గత మూడు రోజులుగా అధికారులు ఖాళీ చేయమని చెప్పిన డబుల్ బెడ్ రూమ్ ఇల్ల స్వాధీనపర్లు ఖాళీ చేయకపోవడంతో శనివారం కడెం తాసిల్దార్ సుజాత రెడ్డి, నిర్మల్ సిఐ శ్రీనివాస్,కడెం ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి పోలీసులు రెవెన్యూ అధికారులు సిబ్బంది డబుల్ బెడ్ రూమ్ ఇల్లను స్వాధీనం చేసుకున్న వారితో మాట్లాడి ఇళ్లను ఖాళీ చేయిస్తూ ఇళ్లకు తాళాలు వేస్తున్నారు. ప్రభుత్వం అర్హులైన వారిని గుర్తించి త్వరలో పంపిణీ చేస్తామని అధికారులు హామీ ఇవ్వడంతో కాళీ చేస్తున్నట్లు బాధితులు తెలిపారు.

## పండుగకు ముస్తాబైన పోచమ్మ ఆలయం



**కడెం,జూన్ 15, సూర్య మేజర్ న్యూస్ :**

మాసాయిపేట గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహిస్తున్న పోచమ్మ తల్లి పండుగ కార్యక్రమానికి గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆలయాన్ని ముస్తాబు చేయడం చేశారు. ఆదివారం రోజున గౌడ కుల బంధువులు ఉదయాన్నే ఆలయానికి వచ్చి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించాలని సంఘం అధ్యక్షులు బుర్ర రమేష్ గౌడ్ కోరారు. అనంతరం పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించాలి అని అన్నారు.అలాగే మధ్యాహ్నం 12 గంటలకు కుల సభ్యులందరూ పోచమ్మ ఆలయం వద్దకు చేరుకోవాలని కోరారు.

### తొలిసారిగా కోతకు వచ్చిన ఫామ్ అయిల్ పంట

**నిర్మల్ ప్రతినిధి జూన్ 15, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లాలోని దిలావర్పూర్ మండలంలో మొదటిసారిగా ఆయిల్ ఫామ్ పంట కోతకు వచ్చిందని మండల వ్యవసాయ అధికారి స్రవంతి తెలిపారు.2021లో మాజీ ఆగ్రికల్చర్ కమిషనర్ వెంకటరామిరెడ్డి తన వ్యవసాయ క్షేత్రంలో ఈ మొక్కలను నాటారు. 3 సంవత్సరాల తర్వాత కోతకు వచ్చిన పంటను వ్యవసాయ అధికారి స్రవంతి, ఏఈవో శ్రీదేవి పరిశీలించారు.



### మంచిర్యాల పోలీస్‌లు ఆధ్వర్యంలోలో

## శాంతి కమిటీ సమావేశం

**మంచిర్యాల టౌన్, జూన్ 15,సూర్య మేజర్ న్యూస్ :**

బక్రీద్ పండుగ నేపథ్యంలో మంచిర్యాల పట్టణ ముస్లిం



కమ్యూనిటీ పెద్దలతో శాంతికమిటీసమావేశం మంచిర్యాల పట్టణ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి మంచిర్యాల ఏసీపీ ప్రకాష్ ముస్లిం మత పెద్దలకు బక్రీద్ పండుగ నేపథ్యంలో పలు సూచనలు చేశారు. అదేవిదంగా ప్రశాంత వాతావరణంలో ముస్లిం సోదరులందరు కులామతాలకు అతీతంగా బక్రీద్ పండుగను జరుపుకోవాలని,ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు తావు ఇవ్వొద్దని, మంచికి మారుపేరు మన మంచిర్యాల అని అలాంటి ఊరికి చెడ్డ పేరు తీసుకురావొద్దని, హిందూ ముస్లింలు సోదరభావం కలిగి ఉండి శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ లకు సహకరించాలని కోరారు.ఈ సమావేశం లో పట్టణ సీఐ బన్సీలాల్, సిబ్బంది పాల్గొన్నారు.

### వాటర్ ట్యాంక్‌ల

## నిర్మాణం కోసం స్థల పరిశీలన



**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**

ఖానాపూర్ పట్టణ మున్సిపాలిటీకి త్రాగునీటి కోసం నూతనంగా అమృత్ టు స్కీం కింద మంజూరు అయినటువంటి నూతన రెండు వాటర్ ట్యాంక్ లు మరియు పైప్లైన్ నిర్మాణం కోసం స్థలాలను ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యంతో పాటు మున్సిపల్ అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఖానాపూర్ మున్సిపాలిటీకి అమృత్ టు స్కీం కింద మంజూరైనటువంటి రెండు నూతన వాటర్ ట్యాంకులు, మరియు పైప్ లైన్ నిర్మాణం కోసం పట్టణంలో స్థలాలను పరిశీలించామని, త్వరలోనే రెండు నూతన వాటర్ ట్యాంకులు, మరియు వార్డులలోకి త్రాగునీటి పైప్లైన్ ఏర్పాటు చేసి ఖానాపూర్ పట్టణానికి త్రాగునీరు అందిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నాయకులు పరిమి సురేష్ , అబ్దుల్ ఖలీల్ , షబ్బీర్ పాషా , మున్సిపల్ కమిషనర్ మనోహర్ , మున్సిపాలిటీ డిఈ సంతోష్ జాదవ్ , ఏఈ తిరుపతి , నాయకులు సలీం ఖాన్ మున్సిపాలిటీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### పండగ రోజు ప్లాస్టిక్ కవర్ల వినియోగానికి అనుమతి ఇవ్వాలి

**నిర్మల్ జూన్ 15, సూర్య మేజర్ న్యూస్**

బక్రీద్ పండగ రోజు ప్లాస్టిక్ సంచుల వినియోగానికి అనుమతి ఇవ్వాలని కోరుతూ శనివారం నిర్మల్ మున్సిపల్ కమిషనర్‌కు ముస్లిం నాయకులువినతిపత్రం అందజేశారు. బక్రీద్ పండగను పురస్కరించుకొని నిర్మల్లో గల 42 మసీదులు,మదర్సాల్లో ప్లాస్టిక్ కవర్లు వాడేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు. అలాగే న్యూ బస్టాండ్, ఓల్డ్ బస్టాండ్ ఫుట్ పాత్ వ్యాపార విక్రయాలకు ఇబ్బంది కలిగించవద్దని కోరారు.



## బెల్లంపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట మహిళల ధర్నా

### - మురికి కాలువల్లో పేరుకు పోయిన చెత్తను తొలగించాలని డిమాండ్



**బెల్లంపల్లి, జూన్ 15, సూర్య మేజర్ న్యూస్:**

గ్రామంలో మురికి కాలువల్లో పేరుకు పోయిన చెత్తను తొలగించేలా, కాలువలు పూడిక తీయించాలని డిమాండ్ చేస్తూ



మహిళలు శనివారం బెల్లంపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ మహిళలు సూర ఎల్లమ్మ, సూర రజిత,కచ్చు సరిత,కందూరి ఎల్లమ్మలు మాట్లాడారు. పూర్వకాలం నాడు ఏర్పడ్డ తమగ్రామంలో 60 ఏళ్ల క్రితం నిర్మించిన మురికి కాలువలు నిర్వహణ లోప భూఇష్టంగా మారాయని వారు తెలిపారు. కాలువల్లో చెత్త పేరుకుపోయి, వర్షపు నీరు, మురికి నీరు ఇండ్లలోకి చేరుతుందని మహిళలు ఆందోళన వ్యక్తం చేశారు. కాలువలు పూడిక తీయించాలని గ్రామ పంచాయతీ సిబ్బందికి, స్థానిక ప్రజా ప్రతినిధులకు ఎన్ని సార్లు చెప్పినా వారు పట్టించు కోవడం లేదని మహిళలు పేర్కొన్నారు. దీంతో దుర్గంధం వెదజల్లడంతో తామంతా రోగాల బారిన పడుతున్నామని మహిళలు తెలిపారు. ఇప్పటికైనా ఆర్డీవో, ఎం పీ డీ వో,ఎం పీ వో లు వెంటనే స్పందించి గ్రామంలో నెలకొన్న ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాలని మహిళలు డిమాండ్ చేశారు. లేనియెడల ఎంపీడీవో తహసిల్దార్ కార్యాలయాల ఎదుట ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు. ఇందుకు స్పందించిన ఆర్డిఓ పొరిక హరికృష్ణ కు వినతి పత్రం అందజేశారు. ఇందుకు స్పందించిన ఆర్డిఓ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని మహిళలకు హామీ ఇచ్చారు.

### శాంతియుతంగా బక్రీద్ పండుగ

## జరుపుకోవాలి.సిఐ భీమేష్

**గుడిహత్నూర్ జూన్ 15 మేజర్ సూర్య న్యూస్**

ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను శాంతియుతంగా జరుపుకోవాలని ఇచ్చోడ సర్కిల్ ఇన్స్పెక్టర్ భీమేష్ సూచించారు శనివారం గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్లో ముస్లిం సోదరులందరితో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పండుగలను పరస్పరం సహకరించుకుంటూ స్నేహభావంతో చేసుకోవాలని సూచించారు. బక్రీద్ పండగ త్యాగాలకు సూచన అని పేర్కొన్నారు. ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా జరుపుకోవాలని అందరూ సహకరించాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో ఎస్సై సయ్యద్ ఇమ్రాన్ పోలీసు సిబ్బంది ముస్లిం సోదరులు ఇమ్రాన్ ఖాన్, అర్షద్, ముస్లిం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాలో చెరువుల రక్షణ,పునఃరుద్దరణకై ప్రత్యేక చర్యలు

### - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్



**మంచిర్యాల ప్రతినిధి,జూన్ 15, సూర్య మేజర్ న్యూస్ :**

చెరువుల రక్షణ, పునఃరుద్దరణ కొరకు జిల్లాలో ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో మున్సిపల్ కమీషనర్లు, మున్సిపల్ సంబంధిత మండలాల తహాశిల్దార్లు, నీటి పారుదల శాఖ ఎ.ఈ.లు, మున్సిపల్ ఇంజనీరింగ్ శాఖ ఎ.ఈ.లు, టి.పి.ఓ.లతో చెరువుల రక్షణ, పునఃరుద్దరణ చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ దేశంలోని వివిధ ప్రాంతాలలో చెరువుల రక్షణ, పునరుద్దరణపై తీసుకున్న చర్యలు, ఎదుర్కొన్న సవాళ్ళు, పరిష్కారాలు ఇతరత్రా అంశాల పై అధ్యయనం చేసి రాష్ట్రంలో చేపట్టవలసిన పనులపై కార్యచరణ రూపొందించేందుకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో మున్సిపాలిటీల పరిధిలోని చెరువులను గుర్తించి సరిహద్దులను ఏర్పాటు చేసి నీటి నిల్వలు, బఫర్ జోన్, చెరువులో నీటి సరఫరా జరిగే ప్రాంతాలను గుర్తించాలని, భౌగోళిక ప్రాదేశిక చిత్రాలను అభివృద్ధి చేయాలని, నీటి పారుదల, రెవెన్యూ,శాఖల సంయుక్త ఆధ్వర్యంలో ఫుల్ టాంక్ లెవల్, బఫర్ జోన్లని చెరువుల సంబంధిత భూవివరాలను పరిశీలించాలని,ఆక్రమణలు జరిగినట్లయితే తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. డి.టి.సి.పి., ఈ.ఎన్.సి. (పి.హెచ్.), ఐ&సి.ఎ.డి.,ఈ.పి.టి.ఆర్.ఐ., రెవెన్యూ శాఖల సమన్వయంతో చెరువుల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. చెరువు రక్షణలో కమ్యూనిటీలు, పౌరులు, స్వచ్ఛంద సంస్థలను సమన్వయం చేసుకోవాలని, వృధా నీటి నిర్వహణ, చెరువుల రక్షణపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. మున్సిపల్ కార్పొరేషన్లు / యు. ఎల్.బి.లలో కనీసం 1 నర్సరీలో నీటి మొక్కలు పెంపకం జరిగేలా చూడాలని, చెరువుల చుట్టు గడ్డి మొక్కలు పెంచడం ద్వారా జీవవైవిధ్యాన్ని అభివృద్ధి చేయవచ్చని తెలిపారు. అర్బన్ ప్రాంతాలలో చెత్త, చెదారం, నిర్మాణ / కూల్చివేత వ్యర్థాలను చెరువులలో వేయకుండా నిరోధక చర్యలు చేపట్టాలని, చెరువుల ముఖ ద్వారాల వద్ద అమృత్ 2.0లో భాగంగా ఎస్.టి.పి.లు ఏర్పాటు చేసి చెరువులలో కలుషిత నీరు ప్రవేశించకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సి.సి. కెమెరాలు, వెదురు బొంగులతో కూడిన గ్రీన్ ఫెన్సింగ్, కమ్యూనిటీ పోలీసింగ్ ఇతరత్రా రక్షణ చర్యలు చేపట్టాలని, జూలై 5వ తేదీ లోగా సూక్ష్మ కార్యచరణ ప్రణాళికను రూపొందించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రాపిడ్ ఫీల్డ్ అసెస్మెంట్ సర్వే నిర్వహించి చెరువులు ఉన్న ప్రాంతాలు, జి.పి.ఎస్. లొకేషన్, ఫొటో, నీటి నిల్వ సామర్థ్యం, చెరువు పరిధిలోని జనాభా, చెరువులోకి నీరు వచ్చే, బయటకు వెళ్ళే మార్గాలు, చెరువు సంబంధిత ఉపయోగాలు, ప్రయోజనాలు, స్థితి ఇతరత్రా పూర్తి వివరాలు సేకరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు జన్మదిన వేడుకలు

**మందమర్రి టౌన్, జూన్ 15, సూర్య మేజర్ న్యూస్.**

మంచిర్యాల జిల్లా యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు నలువల సమ్మయ్య యాదవ్ జన్మదిన వేడుకలను మందమర్రి పట్టణంలో వివిధ పార్టీ నాయకులు, స్వచ్ఛంద సంస్థ సభ్యులు, శ్రేయోభిలాషుల నడుమ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సమ్మయ్య యాదవ్ కు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. అనంతరం సమ్మయ్యతో కేక్ కోపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మంథని ఇంచార్జ్ మాయ రమేష్, ఫర్ ద పీపుల్ సభ్యులు గుడి కందుల రమేష్, ఆకిరి శిరీష్, రామకృష్ణ (కిట్టు), శివ, శ్రీ వాచా ఫౌండేషన్ సభ్యులు చంద్రకాంత్, పాత్రికేయులు మడ్డి వేణుగోపాల్ గౌడ్, శ్రీనాథ్, నాయకులు సంతపురి రాజు, రాజబాబు తోపాటు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

### కేకే 5 గనిలో ఏఐటీయూసీ

## బృందం పని ప్రదేశాల తనిఖీ

**మందమర్రి టౌన్, జూన్ 15, సూర్య మేజర్ న్యూస్.**

కేకే 5 భూ గర్భ గనిలోకి ఏఐటీయూసీ బృందం దిగి పని స్థలాలను శనివారం తనిఖీ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా బ్రాంచ్ సెక్రటరీ శైలేంద్ర సత్యనారాయణ బృందం కార్మికుల కనీస అవసరాలైన పనిముట్లు, కార్మికుల సౌకర్యాలు, గాలి, నీరు, రక్షణ తదితర అంశాలను పరిశీలించి కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బ్రాంచ్ సెక్రటరీ శైలేంద్ర సత్యనారాయణ మాట్లాడుతూ గనిలోని 4 సీమ్ లో గాలి తక్కువగా



ఉందని, అదేవిధంగా 29 లెవెల్ సౌత్, 7డిప్ నందు దిమ్ములు, కార్నర్ ప్రాప్స్ లేవని, 3డిప్ 26 లెవెల్ లో ట్రాక్ లైన్ సరిగ్గా లేదని, ఎస్డిఎల్ యంత్రాలు పాతవి కావడం వలన సరిగా పనిచేయడం లేదని గమనించి, సర్ఫేస్ కు వచ్చిన అనంతరం అనంతరం గని



మేనేజర్ అల్లా ఉద్దీన్ తో చర్చించి, సమస్యలు పరిష్కరించాలని కోరగా వారు సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరిస్తామని అన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అసిస్టెంట్ కార్యదర్శి సోమిశెట్టి రాజేశం, బ్రాంచ్ జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్, గని పిట్ కార్యదర్శి గాండ్ల సంపత్ కుమార్, వర్క్ మేన్ ఇన్స్పెక్టర్ విక్రమ్ సింగ్, కుమార స్వామి, సేఫ్టీ సభ్యులు మేకల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను సన్మానించిన కార్యాలయం సిబ్బంది

**ఆదిలాబాదు టౌన్,జూన్15,సూర్య మేజర్ న్యూస్**

2024 లోక్ సభ సాధారణ ఎన్నికలను అదిలాబాద్ జిల్లాలో నోటిఫికేషన్ వెలువడినప్పటి నుండి కౌంటింగ్ వరకు తనదైన శైలిలో ప్రతి అంశం లో చురుకైన పాత్ర వహించి ఎలాంటి సంఘటనలకు తావివ్వకుండా విజయవంతంగా పూర్తి చేసినందుకు జిల్లా పాలనాధికారి రాజర్షిషాకు భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ సర్టిఫికెట్ అందజేసిన సందర్భంగా శనివారం తన ఛాంబర్‌లో జిల్లా పాలనాధికారిని జిల్లా రెవెన్యూ సిబ్బంది , జిల్లా పౌర సంబంధాల అధికారి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలు, అధికారులు ప్రజాప్రతినిధులు, మీడియా సహాయ సహకారాలు, సమిష్టి కృషి వల్లే ఎన్నికలను దిగ్విజయంగా పారదర్శంగా నిర్వహించామని అన్నారు. మనందరం ఇదే సమిష్టి కృషి సమన్వయంతో జిల్లా సమగ్ర అభివృద్ధికి కృషి చేసి జిల్లాను అభివృద్ధిలో రోల్ మోడల్‌గా నిలిపేందుకు కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు.



## పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలి



**శ్రీరాంపూర్, జూన్ 15, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లాలోని 8 పోస్ట్ మెట్రిక్ హాస్టల్ లో విధులు నిర్వహిస్తున్న సుమారు 50 మంది కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ వర్కర్స్ కు పెండింగ్ లో ఉన్న ఐదు నెలల వేతనాలు తక్షణమే చెల్లించాలని అడిషనల్ కలెక్టర్ మోతీలాల్ కు భారత కార్మిక సంఘాల సమాఖ్య ( ఐ ఎఫ్ టి యు) ఆధ్వర్యంలో శనివారం మెమోరండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి భారత కార్మిక సంఘాల సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి డి. బ్రహ్మానందం ( ఐ ఎఫ్ టి యు ) మాట్లాడుతూ షెడ్యూల్ క్యాస్ట్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ ( ఎస్ సి డి డి ) లో కొనసాగుతున్న పోస్టు మెట్రిక్ హాస్టల్ వర్కర్స్ కు రాష్ట్ర ప్రభుత్వం గత 5 నెలలు గా వేతనాలు చెల్లించడం లేదని,జనవరి నెలలో కేవలం 5 హాస్టల్ లకు మాత్రమే బిల్ చేయడం జరిగిందని,ప్రభుత్వం ఏజెన్సీల అకౌంట్స్ లో కాకుండా డైరెక్ట్ గా ప్రతినెల షెడ్యూల్ క్యాస్ట్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ లో పనిచేసే కుక్, అసిస్టెంట్ కుక్, 'డే' వాచ్మెన్, 'నైట్' వాచ్మెన్,స్వీపర్ & స్కావేంజర్ కు వేతనాలు చెల్లించలని భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐ ఎఫ్ టి యు డిమాండ్ చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంపత్, వెంకటేష్, కృష్ణ , జనార్ధన్, రాజేశ్వరి, అనిత, పి.లక్ష్మి, హేమలత, మంజుల, అంజలి, దుర్గ, సుజాత, సునీత, లక్ష్మి, పద్మ, ప్రేమలత, అనసూర్య, టి లక్ష్మి, కె లక్ష్మి, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

### పాఠశాలల్లో మిగిలి వున్న మౌళిక వసతుల

## పనులను వెంటనే పూర్తి చేయాలి

### - జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే జూన్

మొదటి పేజీ తరువాయి..



పనుల పురోగతిపై విద్యాశాఖ అధికారులను, ఇంజనీర్ల ను మండలాల వారీగా అడిగి తెలుసుకుని తగు సూచనలు, సలహాలు చేశారు. గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలలలో కూడా అమ్మ ఆదర్శ పనులను వెంటనే ప్రారంభించాలన్నారు. గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు సమన్వయం చేసుకుని పనులను ప్రారంభించేవిధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి రమాదేవి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, ఇంజనీరింగ్ అధికారులు, విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ముధోల్ లైన్ మేన్ సస్పెండ్

**ముధోల్, జూన్15 (సూర్య మేజర్ న్యూస్)**

ముధోల్ లైన్ మెన్ హల్దర్ ను సస్పెండ్ చేసినట్లు భైంసా డివిజన్ ట్రాన్స్కో డీఇఇ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సంబంధిత లైన్ మేన్ ముధోల్ లోని ఓ రైతుకు 3 బోర్లు ఉన్నప్పటికీ 12 బోర్లు ఉన్నాయని సృష్టించి నూతన ట్రాన్స్ఫార్మర్స్ ల మంజూరు కొరకు తప్పుడు సర్వే చేసి పంపారని ఆయన చెప్పారు. దింతో3ట్రాన్స్ఫార్మర్స్ లు మంజూరు అయ్యాయి. దింతో అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించగా సంబంధిత లైన్ మేన్ తప్పుడు సర్వే చేసి విద్యుత్ శాఖకు సుమారు రూ.6లక్షల 30 వేల నష్టానికి కారుకుడయ్యాడని పేర్కొన్నారు. ఈ విషయంలో ఏడీఏ లక్ష్మణ్ విచారణ జరిపారు. దింతో లైన్ మేన్ ను సస్పెండ్ చేసినట్లు డిఇఇ పేర్కొన్నారు.

# మిషన్ భగీరథ ఇంటింటి సర్వే త్వరితగతిన పూర్తిచేయాలి

## జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి 16 జూన్ సూర్య మేజర్ న్యూస్**

ప్రజలకు సురక్షితమైన నీరు అందించేందుకే మిషన్ భగీరథ సర్వే చేపడుతున్నట్లు కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. శనివారం ఆసిఫాబాద్ మండలంలోని మోతుగూడ గ్రామంలో అదనపు కలెక్టర్ దీపక్ తివారీతో కలిసి పర్యటించి మిషన్ భగీరథ నల్లాల ఇంటింటి సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీరు అందించేందుకు సర్వే చేపడుతున్నామని, సర్వే సిబ్బందికి ప్రజలు సహకరించాలని కోరారు. సర్వే వివరాలను యాప్లో నమోదు చేయాలని, తప్పులు దొర్లకుండా త్వరగా పూర్తిచేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఇంటింటి నల్లా కనెక్షన్లు కలిగిన నివాస గృహాలు, ఇంకా ఇవ్వాల్సిన ఇండ్ల వివరాలన్నీ నమోదు చేయాలని సూచించారు. వర్షాకాలం వస్తున్నందున మురికి కాలువలు, డ్రైనేజీలను శుభ్రం చేయాలని, నీరు నిల్వ ఉండకుండా చూడాలని గ్రామపంచాయతీ అధికారులను ఆదేశించారు. సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వర్షపు నీరు నిల్వ ఉ ండకుండా తగు



జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దోమల వల్ల డెంగీ, మలేరియా వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందువల్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దోమతెరలు వాడాలని తెలిపారు. అలాగే వర్షాకాలంలో నీరు ఎక్కువగా కలుషితమయ్యే అవకాశం ఉందని, అందువల్ల కాచివడబోసిన నీటినే త్రాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజినల్ పంచాయతీ అధికారి ఒమర్ హుస్సేన్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్, మిషన్ భగీరథ సహాయ ఇంజనీర్ శైలేందర్, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

### కార్మిక హక్కుల రక్షణ,

# సింగరేణి సంస్థ పరిరక్షణే ధ్యేయం

### - ఏఐటియుసి యూనియన్ నాయకులు

**మందమర్రి టౌన్, జూన్ 15, సూర్య మేజర్ న్యూస్.**

కార్మిక హక్కుల రక్షణ, సింగరేణి సంస్థ పరిరక్షణే ధ్యేయంగా ఏఐటియుసి యూనియాన్ ఎల్ల వేళలా పోరాడుతుందని ఏఐటియుసి యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, బ్రాంచ్ ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శన్ లు తెలిపారు. శనివారం ఏరియాలోని కేకే 5 గనిపై గని ఇన్చార్జి కంది శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన ద్వార సమావేశంలో సత్యనారాయణ మాట్లాడుతూ సింగరేణికి 2023-24 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన బొగ్గు లక్ష్యాన్ని అధిగమించిన కార్మికులందరికీ అభినందనలు




తెలియజేశారు. సింగరేణి కార్మికులు సమిష్టి కృషితో లాభాల్లోకి తెస్తుంటే, యాజమాన్యం మాత్రం కార్మికుల సంక్షేమాన్ని, రక్షణను విస్మరిస్తూ, కార్మికుల సంక్షేమం, రక్షణ విషయంలో అనేక ఇబ్బందులకు గురి చేస్తుందని విమర్శించారు. ఇప్పటికైనా యాజమాన్యం తన వైఖరిని మార్చుకొని, కార్మిక సంక్షేమం, రక్షణ విషయంలో ముందుండాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో భూగర్భ గనులు ఒక్కొక్కటిగా మూతపడుతుంటే యాజమాన్యం చోద్యం చూస్తుందని మండిపడ్డారు. ఎలాంటి బొగ్గ ఉత్పత్తి చేయకపోగా గత పది సంవత్సరాలు నుండి నష్టం వస్తున్నప్పటికీ ఏరియాలోని శాంతిఖని గనిని ఇంకా కొనసాగిస్తూ, సంస్థకు ఆర్థికంగా నష్టం వాటిల్లేలా యాజమాన్యం వ్యవహరిస్తుందని ఆరోపించారు. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం కళ్ళు తెరిచి, కొత్త భూగర్భ గనులను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. కోలిండియా మాదిరిగా సింగరేణిలో కార్మికులకు యాజమాన్యం పెర్క్స్ పై ఐటి తిరిగి చెల్లించాలని డిమాండ్ చేశారు. గత రెండు సంవత్సరాల నుండి కార్మికులకు అందజేయాల్సిన సిఎంపిఎఫ్ చిట్టీ లు ఇవ్వడం లేదని, సరైన సమయంలో కార్మికుల సిఎంపిఎఫ్ వివరాలను సిఎంపిఎఫ్ కార్యాలయానికి పంపకపోవడం వల్లే సిఎంపీఎఫ్ లెక్కలు అప్ డేట్ కాకపోవడం వల్ల, చిట్టీలు కార్మికులకు ఇవ్వలేకపోతున్నారని, దీనికి పూర్తి బాధ్యత జిఎం కార్యాలయ సిబ్బందేనని, యజమాన్యం ఈ విషయంలో ప్రత్యేక చొరవ చూపించి, వెంటనే సీఎంపిఎఫ్ చిట్టీలుకార్మికులకు అందజేయాలని, పెండింగ్లో ఉన్న కార్మిక సమస్యలు త్వరగా పరిష్కరించాలని కోరారు. గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో గెలిచిన ఏఐటియుసి యూనియన్ కు గుర్తింపు సంఘం పత్రం ఇవ్వకుండా కాలయాపన చేస్తుందని, వెంటనే గుర్తింపు సంఘం ఇవ్వాలని కోరారు. ఇదేవిధంగా కాలయాపన చేస్తే ఉద్యమం ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అసిస్టెంట్ కార్యదర్శి సోమిశెట్టి రాజేశం, బ్రాంచ్ ఆర్గనైజేషన్ సెక్రటీలు పెద్దపల్లి బానయ్య, దేవసాని సాంబయ్య, ఆంథోనీ దినేష్, బ్రాంచ్ జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్, గని పిట్ కార్యదర్శి గాండ్ల సంపత్ కుమార్, ఫిట్ వైస్ ప్రెసిడెంట్ గోవిందుల రమేష్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ ప్రేమ్ లాల్, వర్క్ మేన్ ఇన్స్పెక్టర్లు విక్రమ్ సింగ్, కుమార స్వామి, ఫిట్ కమిటీ సభ్యులు సట్ల కొండయ్య, గుమ్మడి సంపత్, మేకల సంతోష్, సాంబ శ్రీకాంత్, భగవాన్ రెడ్డి, ఉదారి శ్రీకాంత్, ఊరుకొండ శ్రీకాంత్, హేమ చందర్, దారవత్ రాజ్ కుమార్, భూక్యా రాజేంద్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# యువత ఉన్నత లక్ష్యలతో భవిష్యత్తు దిద్దుకోవాలి

### - అసాంఘిక శక్తులకు దూరముగా ఉంటూ మంచిని మార్గం ఎంచుకొని సమాజ శ్రేయస్సుకు పాటు పడాలి

### - పోలీస్ కమీషనర్ ఎం శ్రీనివాస్

**మంచిర్యాల ప్రతినిధి,జూన్15,సూర్య మేజర్ న్యూస్ :**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి మంచిర్యాల చెన్నూరు రూరల్ సర్కిల్ కోటపల్లి, నీల్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలోని యువకులకు, ప్రజలకు పోలీస్ సేవలు మరింత దగ్గర అవ్వడానికి పోలీస్ ఉన్నది మీకోసం మీ భద్రత కోసమే అనే నమ్మకం కలగడం కోసం ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో చెన్నూర్ రూరల్ సీఐ సుధాకర్, కోటపల్లి



ఎస్ఐ రాజేందర్, నీల్వాయి ఎస్ఐ శ్యామ్ పటేల్ ఆధ్వర్యంలో "పోలీస్ మీ కోసం" కార్యక్రమం కోటపల్లి పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసి యువకులకు చెడు అలవాట్లు వలన కలుగు నష్టాలు, విద్య, ఉద్యోగ సాధనకు చేయవల్సిన కృషి, సైబర్ క్రైమ్స్, ట్రాఫిక్ రూల్స్, తదితరుల విషయాలపై కళా బృందం పాటలతో అవగాహనా కల్పించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్,మంచిర్యాల డిసిపి అశోక్ కుమార్లు ముఖ్య అతిథులుగా హాజరై యువత భవిష్యత్తుపై దిశా నిర్దేశం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ యువత ఒక లక్ష్యంను ఎంచుకొని ఎన్నో విజయాలను సునాయాసంగా అందుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చు. అంతటి శక్తి యువతకి ఉంది అన్నారు. పోలీస్ సేవలు మరింత దగ్గర అవ్వడానికి పోలీస్ ఉన్నది మీకోసం మీ భద్రత కోసమే అనే నమ్మకం కలగడం కోసం మీతో మమేకమయ్యామని, ప్రజల కోసమే పోలీసులు ఉన్నారని,ప్రజా శ్రేయస్సే పోలీసుల ద్యేయం అన్నారు. గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం పరిస్థితులు సౌకర్యాలు ఎన్నో మెరుగు పడ్డాయని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సౌకర్యాలను సద్వినియొగం చేసుకోవాలని, యువత చెడు మార్గాల వైపు మరలకుండా వారితో మమేకమై కమ్యూనిటీ పోలీస్లో భాగంగా వివిధ కార్యక్రమాలు పోలీస్ శాఖ తరపున నిర్వహిస్తామన్నారు. యువత చెడు మార్గాల వైపు వెళ్లకుండా ఒక మంచి లక్ష్యంతో ప్రయత్నం చేసినప్పుడు తప్పక విజయం సాధిస్తాము అన్నారు. అదేవిదంగా యువత క్రీడల్లో రాణించి ఉన్నత శిఖరాలను



అధిరోహించాలని, క్రీడలు మానసిక ఉల్లాసం కలిగిస్తాయని, స్పోర్ట్స్ కోటాతో కూడా ఉద్యోగాలకు ఎంపికయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు. క్రీడలతో శారీరక దారుఢ్యం పెరుగుతుందని, క్రీడల పోటీల నిర్వహణకు పోలీస్ శాఖ తరుపున యువతకు ఎల్లవేళలా సహకరించి, ప్రోత్సహిస్తామని అన్నారు. యువకులు గంజాయి, మద్యం, జూదం వంటి చెడు వ్యసనాలకు, ఇతర చెడు మార్గాల వైపు మరలకుండా చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టి ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని ఉద్యోగాలు సంపాదించి,తమ తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని, గ్రామానికి, జిల్లాకు మంచి గుర్తింపు తీసుకురావాలని సీపీ ఆకాంక్షించారు. గ్రామంలో ఒక్కరికి ఉద్యోగం వస్తే గ్రామంలో పది మంది తన వెంట వస్తారని అన్నారు. అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని కొన్ని సంఘ విద్రోహ శక్తులు వీరిని ప్రలోభాలకు గురిచేసి వీరిని చెడు మార్గం వైపు నడిచేలా ప్రోత్సహిస్తారు కావున వారి ప్రలోభాలకు లొంగకుండా మంచిని ఎంచుకుని సమాజ శ్రేయస్సుకు పాటు పడాలని సూచించారు. ఎటువంటి కష్టం వచ్చినా ఎల్లవేళలా పోలీస్ శాఖ వారికి అందుబాటులో ఉంటుందని వారు పోలీసులను సంప్రదించాలని సూచించారు అసాంఘిక శక్తులకు దూరముగా ఉండాలని ,గ్రామాలలో ఎవరైనా అనుమానాస్పదంగా కొత్త వ్యక్తులు కనిపించిన, పోలిసులకు తెలియచేయాలని అన్నారు. అనంతరం సీపీ చేతుల మీదుగా కోటపల్లి, నీల్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల యూత్కు వాలీబాల్, క్రికెట్ కిట్స్, జెర్సీలను పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, చెన్నూర్ రూరల్ సీఐ సుధాకర్, ఎన్బిఐ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, కోటపల్లి ఎస్ఐ రాజేందర్, నీల్వాయి ఎస్ఐ శ్యామ్ పటేల్, యువకులు పాల్గొన్నారు.



